తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931



TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,


తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 187 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 12 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-






## బీజేపీ ఆపరేషన్

# అమరావతి వయా తెలంగాణ..!!


4వ పేజీలో

**ఢిల్లీ / శాసనసభ :** బీజేపీ పక్క వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల పైన గురి పెట్టింది. దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు.ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. దీంతో, జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ ప్రారంభించింది. బీజేపీ తీసుకున్న తాజా నిర్ణయం వెనుక ఆసక్తి కర సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి.

**బీజేపీ కొత్త ప్లాన్**

బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది. జమిలికి వెళ్తే దక్షిణాది నుంచి సీట్లు పెంచుకునే ఎత్తుగడలు ప్రారంభించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో.. తెలంగాణలోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సామాజిక సమీకరణాలు కీలకం కావటంతో..ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బీజేపీ నుంచి బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వటం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎస్సీ వర్గీకరణ ..బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బీజేపీ ఓటింగ్ శాతం..సీట్లు పెంచుకుంది.ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది.

## ఇక పాఠ్యపుస్తకాల్లో!

# ‘జయ జయహే తెలంగాణ’

- పుస్తకాల్లో ఈసారి రాష్ట్ర గేయాన్ని చేర్చాలని నిర్ణయించింది.
- ఒకటి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల ముద్రణ ప్రక్రియ

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే పాఠశాల పాఠ్య పుస్తకాల్లో ఈసారి రాష్ట్ర గేయాన్ని చేర్చాలని నిర్ణయించింది.వచ్చే విద్య సంవత్సరాని(2025-26) ఒకటి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల ముద్రణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ప్రముఖ కవి అందెశ్రీ రచించిన ‘జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం’ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో రాష్ట్ర గేయాన్ని పాఠ్య పుస్తకాల్లో చేరుస్తామని

4లో



## అధిక అప్పులతో భవిష్యత్తు తరాలపై భారం

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ఢిల్లీ / శాసనసభ :** బాధ్యత కలిగిన ఏ ఆర్థికవ్యవస్థలైనా భారీ అప్పుల మీద కొనసాగలేవని, దానివల్ల ఆ అప్పులు రాబోయే తరాలపై భారంగా మారుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.బుధవారం భారత పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన గ్లోబల్ ఎకనమిక్ పాలసీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆర్థిక మంత్రి..

4లో

## కేటీఆర్ వ్యాఖ్యలతోనే బీఆర్ఎస్

### మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది.



- ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందని ఆగ్రహం
- కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని ఎద్దేవా
- అందుకే అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని చురక

**శాసనసభ / హైదరాబాద్ :** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈరోజు నుంచి ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు.కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

### రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం

మిగతా »»4లో



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపై

### అరవింద్ కేజ్రీవాల్ క్లారిటీ

- ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని పునరుద్ఘాటన
- కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని ప్రకటన
- లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసి దెబ్బతిన్న ఇరుపార్టీలు
- అందుకే పొత్తుకు కేజ్రీవాల్ వెనుకడుగు!



**ఢిల్లీ / శాసనసభ :** వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుతో ఆప్ బరిలోకి దిగబోతోందంటూ వెలువడుతున్న ఊహాగానాలపై ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.కాంగ్రెస్-ఆప్ పొత్తు ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా బరిలోకి దిగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

మిగతా »»4లో

### ‘తెలంగాణ’ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోవడం

## వల్లే కేసీఆర్ ఉద్యమించారు


»»4లో

- 2009 లోపు తెలంగాణ ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసి ఉండేవారు కాదన్న హరీశ్ రావు
- 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందన్న హరీశ్ రావు
- నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేస్తేనే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్న మాజీ మంత్రి

## వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




**శాసనసభ / హైదరాబాద్ :** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

మిగతా »»4లో

## హైడ్రా మరో కీలక నిర్ణయం

### ప్రతి సోమవారం ప్రజలకు ఆ అవకాశం

- ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు
- వచ్చే ఏడాది నుంచి ప్రారంభం


4లో

**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరగు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం బుద్ధభవన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు ఇవ్వొచ్చని హైడ్రా అధికారులు పేర్కొన్నారు.కొంత మంది ఇబ్బంది పడాల్సి ఉంటుంది :నగరంలో చెరువుల సంరక్షణ కోసం కొంత మందికి ఇబ్బంది అయినా,

### శీతాకాల విడిది కోసం ఈ నెల 17న

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17న తెలంగాణకు రానున్నారు. శీతాకాల విడిది కోసం ఆమె హైదరాబాద్‌కు వస్తున్నారు.ఈ క్రమంలో 21న కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆమె సందర్శించనున్నారు.ఆమె ఈ మహిళా కాలేజీ శతాబ్ది వేడుకలను ప్రారంభిస్తారు.శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ఐదు రోజుల పాటు ఉండనున్నారు.

మిగతా »»4లో

## చౌక బియ్యం రీసైక్లింగ్ తక్షణమే ఆపాలి:

### సీఎం చంద్రబాబు ఆదేశం




- జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం »»4లో
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం
- హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు

## ఘనంగా గీతా జయంతి వేడుకలు.



**చండూర్ డిసెంబర్ 11 (శాసనసభ న్యూస్) :** గీతా జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.మొదట గీతా యజ్ఞం నిర్వహించి అనంతరం గీతా పఠనం గావించారు. చివరగా తీర్థ ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో భగవద్గీత సేవా సమితి అధ్యక్షులు తాడిశెట్టి యాదయ్య, బుర్రి లింగారెడ్డి, సోమ భిక్షమయ్య, తేలుకుంట్ల చత్రయ్య, కోమటి వీరేశం, తాడిశెట్టి సత్యనారాయణ, పురోహితులు చిలువేరు హరికృష్ణ , కర్నాటి బొర్రయ్య , కొంపెల్లి అచ్చాలు, వాసవి మహిళా సమితి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీ॥శే॥ అవతపురం నవీన్ జన్మదిన జ్ఞాపకార్థకంగా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ డిక్షనరీ పుస్తకాలు అందజేత



**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 11 :** కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం ఎంఈఓ రామావత్ నాగేశ్వరరావు కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొండమల్లేపల్లి మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు అన్నారు. కస్తూరి ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం కొండమల్లేపల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీ, నోటు పుస్తకాలు, కంబాక్స్ తదితర స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు అందించడం అభినందనీయమన్నారు .ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని, ఈ లోపు మనం చేసే మంచి కార్యక్రమాలే ప్రజలలో గుర్తుండిపోతాయన్నారు .విద్యార్థులు మేము చేసే సేవలకు ప్రతిఫలంగా ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలనేదే మా లక్ష్యం అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులకు కథల రూపంలో మంచి మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు స్వాతంత్ర సమరయోధులు ,దేశ నాయకుల చిత్రపటాలను అందజేశారు. ఉపాధ్యాయులకు జూట్ బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావును కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్ రెడ్డి, నరేందర్, జహంగీర్, కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము ,విప్పలపల్లి జితేందర్ యాదవ్, శ్రీనివాస్ టీచర్,మల్లేష్,లింగయ్య, పాఠశాల ఎస్ ఓ సరళ, దండు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విశ్వాసాలతో చెలగాటం సరికాదు:ఎంపి ఈటల



**శాసనసభ /హైదరాబాద్ :** ప్రజల విశ్వాసాలతో చెలగాటమాడం సరికాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయం మీద దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.నిందితులను ఈ ప్రాంత ప్రజలు పట్టుకుని పోలీసులుకు అప్పగిస్తే రోజులు గడిచినా ఇక్కడి ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. బుధవారం కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహంకారపూరితంగా ప్రజల మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. అపవిత్రమైన ఆలయప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు పూజలు నిర్వహిస్తుంటే వాటిని నిలువరించే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. దానికి కూడా ప్రభుత్వం దిగిరాకపోతే ర్యాలీ చెపట్టారని ఆ ర్యాలీ మీద అకారణంగా దుర్మార్గంగా పోలీసులు రక్తాన్ని కళ్ల చూశారని ఆరోపించారు. అనేక మందిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టారని, చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఈ ఆలయాన్ని మళ్లీ పునః ప్రతిష్ట చేస్తామని చెప్పకతప్పలేదన్నారు.

# సిపిఎం బహిరంగ సభ ను విజయవంతం చేయండి

**చండూర్ డిసెంబర్ 11 (శాసనసభ న్యూస్) :** డిసెంబర్ 15 న చౌటుప్పల్ మున్సిపాలిటీలో జరిగే సిపిఎం జన జాతర బహిరంగ సభ సభ స్థలాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు పరిశీలించి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 16 17 తేదీలలో సిపిఎం మూడవ జిల్లా మహాసభలు ప్రాధాన్యత సంచరించుకుంటుందని అన్నారు.ఈ జిల్లా మహాసభలలో ప్రజా పోరాటాల పై చర్చ జరిగి భవిష్యత్తు పోరాటాలకుఈ జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు.సాగునీరు,తాగునీరు విద్యా,వైద్యంపై ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా మహాసభలను తీర్మానాలు తీసుకొని ప్రజా పోరాటలకు పిలుపునిస్తారని అన్నారు.సభా



స్థలాన్ని పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అవ్వారు గోవర్ధన్, ఇరపాక ముత్యాలు, గంటెపాక శివ, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం, తిగుళ్ళ శ్రీను,బోయ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలి






**రెండవ రోజు కొనసాగుతున్న సీఎం కప్ మండల విద్యాధికారి పాండురంగారెడ్డి**

**యాచారం,శాసన సభ న్యూస్( డిసెంబర్ 11) :** క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని మండల విద్యాధికారి పాండురంగారెడ్డి అన్నారు.బుధవారం సీఎం కప్ మండల స్థాయి పోటీలకు హాజరైన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానం యాంత్రికంగా మారిందన్నారు. దీంతో మానసికంగా చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలంటే క్రీడలు చాలా అవసరమన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మాట్లాడుతూ..మన దేశ క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలంటే గ్రామ స్థాయి నుంచే ప్రోత్సాహించాలన్నారు.ప్రతి గ్రామంలో క్రీడామైదానాలను పటిష్ట పర్చాలని కోరుకున్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు ఈ సీఎం కప్ 2024 పోటీలు బాగా ఉపయోగపడు తాయన్నారు. రెండవ రోజు సీఎం కప్-2024 కబడ్డీ పోటీలకు పలు జట్లు పోటీ పడగా బాలికల విభాగంలో మొదటి బహుమతి యాచారం, ద్వితీయ బహుమతి నక్కర్త మేడిపల్లి గెలుచుకోవడం జరిగింది. బాలుర విభాగంలో మొదటి బహుమతి యాచారం, ద్వితీయ బహుమతి నక్కర్త మేడిపల్లి జట్లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల సమన్వయ కర్త మల్లేష్,పీడీలు బాస్కర్,కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీదేవి, గాయత్రి కుమారి, ఆనంద్ జోసెఫ్, సీతారాం, వెంకట్ రెడ్డి, జగదీశ్, లక్ష్మయ్య, బోజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఘనంగా రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 11 :** రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డికి వేలాది మంది జనం నీరాజనం పలికారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బుధవారం సెట్విన్ చైర్మన్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జహీరాబాద్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.లైఫ్ స్టైల్ ముందు నిర్వహించిన వేడుకలో గిరిధర్ రెడ్డి, సీనియర్ నేత ఉజ్వల్ రెడ్డికి క్రెన్ సహాయంతో భారీ పూల మాల వేశారు.పెద్దఎత్తున టపాసులు పెల్చారు.యువకుల కేరింతల మధ్య జన్మదిన కేక్ కట్ చేసారు. అక్కడి నుండి సెట్విన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకొని మెడికల్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా చికిత్స చేసారు. అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గిరిధర్ రెడ్డికి సన్మానించి పూల మాల,శాలువా,బుకే తో సత్కరించారు.



# ఏకసభ్య కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేసిన దేవరకొండ డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు & కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్

**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 11 :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పైన రాష్ట్ర ప్రభుత్వ వేసిన ఏకసభ్య కమిషన్ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటుచేసిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏకసభ్య కమిషనర్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ కి స్వయంగా దేవరకొండ అధ్యక్షులు యేకుల సురేష్ తమ అభిప్రాయ వినతి పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ నుండి అన్ని మండలాల గ్రామాల మాల మహానాడు కమిటీ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి ఏకసభ్య కమిషనకు వినతి పత్రాలను అందజేశారు. దేవరకొండ డివిజన్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏకుల రాజారావు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏ కుల సురేష్,మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కన్వీనర్ బోయినీ చంద్రమౌళి,



మాల మహానాడు డిండి మండల అధ్యక్షులు నారీమల్ల మల్లేష్,పెరుమాళ్ళ అనిల్ కుమార్, గోరటి అంజయ్య, రెడ్డిమల్ల శ్రీశైలం,చేపూరి మురళి,అంజి తదితరులు పాల్గొన్నారు

## ఏకసభ్య కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసిన కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సర్పంచులు




**కొండమల్లేపల్లి శాసనసభ న్యూస్ డిసెంబర్ 11 :** నేడు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య కమిషన్ షెడ్యూల్ కులాలలో ఉన్న ఉప వర్గీకరణ పై వివరనాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీం అఖ్తర్ ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల ఇంచార్జ్ ఏదుల ఎల్లయ్య గారు మాజీ సర్పంచులు పంది రుద్రమ్మ శ్రీనివాస్ గడ్డం శ్రీరాములు జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక గోపాల్ నేరేడు కొమ్ము మండల ఇన్చార్జి పేర్వాల వెంకటయ్య అనేక గ్రామాల నుంచి ప్రజలు వినతి పత్రం అందజేశారు..

# ప్రభుత్వ గురుకులాల్లో కలుషిత ఆహార ఘటనలు

## తాండూరు గిరిజన హాస్టల్‌లో 30 మందికి అస్వస్థత



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృత్తమవుతూనే ఉన్నాయ ని, సిఎం హెచ్చరికలు కూడా పనిచేయడం లేదని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ఆందోళన వ్యక్తం చేసింది.కలుషిత ఆహారంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలుకావటం, మరణాలు సంభవించిన సంఘటనలను సీరియస్ గా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారికి అందించే ఆహారం విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉండవద్దని చెప్పిన విషయాన్ని బిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ గుర్తు చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉన్నట్లు తేలినా సంబంధిత అధికారులు, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించినా ఘటనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు.ముఖ్యమంత్రి నవంబర్ 29 నాటి ప్రకటన అనంతరం కూడా డిసెంబర్ 2న పిఏ పల్లి మండలంలో మోడల్ స్కూల్ లో కలుషితాహార ఘటన జరిగిందని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినిలు మౌనిక, పూజిత, మల్లీశ్వరి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. స్థానిక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స అందించినా నయం కాకపోవడంతో దేవరకొండ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు. గత నాలుగైదు రోజులుగా వండిన అన్నం తిని కడుపు నొప్పి వాంతులు అవుతున్నాయని చెప్పినా స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోలేదని విద్యార్థులు ఆవేదనతో చెప్తున్నారన్నారు. కాగా తాజగా తాండూరు గిరిజన బాలికల హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. వారిని వెంటనే మెరుగైన చికిత్స కోసం వికరాబాద్ జిల్లా కేంద్రములోని ఆసుపత్రికి తరలించారని, చికిత్స అందిస్తున్నారన్నారు.విద్యార్థులకు కల్తీ ఫుడ్ పెడితే జైలుకు పంపిస్తామని సిఎం పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇలాంటి కలుషితాహారా ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హెచ్చరికలను ప్రభుత్వ అధికారులు సీరియస్ గా తీసుకోవడం లేదని సిఎం సొంత జిల్లాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే మిగితా చోట్ల ఇంకెంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని వరన్నారు. ఈ ఘటనలకు అంతం ఎపుడని ప్రశ్నించారు. తక్షణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్ష చేసి నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో కలెక్టర్, మండల స్థాయిలో తహసీల్దార్ వరకు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరము తనిఖీలు చేస్తూనే, అందుకు కావలసిన సౌకర్యాలు, నిధుల కేటాయింపులు చేయాలనీ డిమాండ్ చేశారు.

## కేటీఆర్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఫైర్..




**శాసనసభ / హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, తాను ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ తనకు మద్దతు ఇచ్చి స్పీకర్ పదవిలోకి రావడానికి తోడ్పడిందని గుర్తుచేశారు, కానీ బీఆర్ఎస్ నేత కేటీఆర్ తనపై వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. ఇంకా బీఆర్ఎస్ తన విధానాన్ని మార్చుకోలేదని,ప్రజల్లో విశ్వాసం కోల్పోతోందని విమర్శించారు. హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లో, సభా వ్యవహారాలపై సభ్యుల అవగాహన పెంపుదల లక్ష్యంగా సభ ప్రారంభోత్సవాన్ని ప్రసాద్ కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మరియు ఇతరులు నిర్వహించారు. స్పీకర్ మాట్లాడుతూ, శాసనసభలో సభ్యులు చట్టాల రూపకల్పనతో పాటు వాటి అమలు తీరు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై చర్చించాలన్నారు. సభ సమావేశాలు ఎక్కువ రోజులు జరగాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.గత శాసనసభ సమావేశాల్లో సీనియర్ సభ్యుల ప్రసంగాలు నూతన సభ్యులకు స్ఫూర్తిగా ఉండేవని పేర్కొన్నారు.జీరో అవర్, ప్రశ్నావేళ, బడ్జెట్ ఆమోదం వంటి అంశాలపై సభ్యుల అవగాహనను పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు శాసనసభ సభ్యుల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలకమని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

## యూపీఎస్సీ మెయిన్స్‌లో సత్తా చాటిన తెలంగాణ అభ్యర్థులు.. అభినందించిన సీఎం



**శాసనసభ / హైదరాబాద్ :** యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది.సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు.రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్–కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.'ఒక చిరు దీపం కొండంత వెలుగును ఇస్తుంది%ొ% ప్రభుత్వం అందించిన ఒక చిరు సాయం%ొ% ఈ రోజు %ఖూాజ% పరీక్షలో గొప్ప ను ఇచ్చింది%ొ% తెలంగాణ సర్కారు సారథిగా ఇది నాకు గొప్ప ఆనందాన్ని కలిగించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పేరుతో%ొ%సింగరేణి సహకారంతో%ొ% ప్రజా ప్రభుత్వం చేసిన ఆర్థిక సాయాన్ని అందిపుచ్చుకుని%ొ% ఒకే దఫా 20 మంది తెలంగాణ పేద బిడ్డలు%ొ% ఈ దేశ భవిష్యత్ ను నిర్మించే అవకాశం ఉన్న%ొ% అఖిల భారత సర్వీసు ప్రధాన పరీక్షలో రాణించడం.. తెలంగాణ సమాజానికి గర్వకారణం. %ఖూాజ% మెయిన్స్ 2004 ఫలితాల్లో%ొ% ఉత్తీర్ణులైన తెలంగాణ యువతకు%ొ% నా హృదయపూర్వక అభినందనలు.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## "కలిసి జీవిస్తే, పోలీసులు రక్షణ ఎందుకు..?" మతాంతర జంటపై కోర్టు ఆగ్రహం..



లివ్ ఇన్ రిలేషన్ కొనసాగించడానికి పోలీసుల రక్షణ కోసం పిటిషన్ దాకలు చేసిన జంటపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు రక్షణ కల్పించడానికి నిరాకరించింది.కలిసి జీవించేందుకు పోలీసులు రక్షణ కల్పించడమేంటని న్యాయమూర్తులు భారతీ డాంగ్రే, మంజుషా దేశ్‌పాండే ధర్మాసనం పేర్కొంది. 19 ఏళ్ల హిందూ యువతిని ప్రభుత్వ షెల్టర్ హోమ్ నుంచి విడుదల చేయాలని కోరతూ 20 ఏళ్ల ముస్లిం యువకుడు దాఖలు చేసిన పిటిషన్‌ని కోర్టు విచారించింది. పిటిషన్‌తో కలిసి జీవించేందుకు యువతి ఆమె తల్లిదండ్రుల్ని వదిలిపెట్టి, ఇంటి నుంచి బయటకు వచ్చింది. అయితే, ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు ఆమెను షెల్టర్ హోంలో ఉంచారు.

పిటిషన్‌తో సంబంధం తెంచుకోవాలని మహిళపై ఒత్తిడి తేవడం, బజరంగ్ దళ్, ఇతర సామాజిక రాజకీయ వర్గాల వల్ల తల్లిదండ్రుల ఫిర్యాదు ప్రభావితమైందని పిటిషన్ పేర్కొంది. యువతి పోలీస్ స్టేషన్‌లో కూడా తన ప్రియుడితో సంబంధాన్ని విడిచిపెట్టమని బెదిరింపులు, బలవంతానికి గురి చేశారని, అయితే అతడిని వివాహం చేసుకోవాలనే కోరికను వ్యక్తి చేసి, కుటుంబం వద్దకు తిరిగి వెళ్లేందుకు యువతి నిరాకరించినట్లు పేర్కొంది. యువతి తండ్రి తరుపున వాదిస్తున్న న్యాయవాది సనా రయీస్ ఖాన్.. యువకుడికి వివాహ వయస్సు లేనందున పిటిషన్ కొనసాగించొద్దని వాదించాడు. భారత్‌లో పురుషులు కనీస వివాహ వయసు 21 ఏళ్లు.అయితే, కోర్టు మాత్రం యువతి మేజర్ అని ఆమె స్వయంప్రతిపత్తిని నొక్కి చెప్పింది, తల్లిదండ్రులతో ఉండాలని ఆమెను బలవంతం చేయలేని చెప్పారు. " మేము ఆమెను విడిపించినట్లయితే, ఆమె మీతో ఉండటం ప్రారంభిస్తే ఆమెకు ఎవరు భద్రత కల్పిస్తారు..?" అని జస్టిస్ డాంగ్రే ప్రశ్నించారు. "మీరు లివ్ ఇన్ రిలేషన్‌లో ఉండాలనుకుంటున్నారు కాబట్టి మీ ఇంటి ముందు పోలీసులు బలగాలని మోహరించాలను కుంటున్నారా..? పోలీసులకు ఇంతకంటే ఏం పని లేదా.? మేము మీకు పోలీస్ రక్షణ కల్పిస్తామని ఆశించొద్దు" అని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. సామాజిక నిబంధనల్ని సవాల్ చేసి, వ్యక్తిగత ఎంపికలను తీర్చుకోవడానికి రాష్ట్ర వనరులను ఖర్చు చేయలేమని పేర్కొంది.న్యాయమూర్తులు యువతి మునుపటి ప్రవర్తనను కూడా వివరించారు. ఆమె తిరుగుబాటు స్వభావం కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు. జస్టిస్ డాంగ్రే మాట్లాడుతూ.. స్త్రీ "కల్పిత ప్రపంచం"లో జీవిస్తున్నారని, ఆమె జీవిత వాస్తవాల కోసం సిద్ధంగా లేనట్లు కనిపిస్తున్నారని పేర్కొన్నారు. లివ్ రిలేషన్ గురించి కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. " అబ్బాయి మిమ్మల్ని గర్భవతిని చేస్తే ఏం చేస్తారు..?"అని ప్రశ్నిస్తే, యువతి నేను బ్రతకగలుగుతాను అని చెప్పడం గమనార్హం.ఇదిలా ఉంటే, తన తండ్రి ఆస్తిపై ఎలాంటి హక్కు పొందకూడదని అంగీకరించేలా బలవంతం చేస్తున్నారని, తన ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లిని ఏర్పాటు చేశారంటూ సదరు యువతి కోర్టులో ప్రస్తావించింది. దీనికి బదులుగా కోర్టు.."నువ్వు ఎప్పుడూ పెళ్లి నుంచి పారిపోవచ్చే. రెండు సార్లు పారిపోయావు." అని చెప్పింది. ఆమె తన నిర్ణయాన్ని పునఃపరిశీలించిందా లేదా అని నిర్ధారించుకోవడానికి ఆ మహిళ తండ్రిని షెల్టర్ హోమ్‌లో కలవడానికి కోర్టు అనుమతించింది. అయితే, ప్రియుడి కస్టడీకి యువతిని అప్పగించేందుకు నిరాకరించింది. పోలీసులు రక్షణ కల్పించడానికి ఒప్పుకోలేదు.

## వీరభద్ర స్వామి గుడి కి విరాళం ఇచ్చిన - కర్నాటి విద్యాసాగర్





**చండూర్ డిసెంబర్ 11 (శాసనసభ న్యూస్) :** ఘట్టుపాల్ కేంద్రంలో ఉప్పల్ గట్టు రోడ్డు నిర్మాణం కోసం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ శ్రీ శ్రీ శ్రీ ఉప్పల్ గట్టు వీరభద్ర స్వామి గుడి కి రూపాయలు 51,000/- విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జెల్ల వెంకటేశం,గౌరవ అధ్యక్షులు జెల్ల షణ్ముఖీ,ట్రస్ట్ సభ్యులు జెల్ల మారయ్య, జెల్ల కృష్ణయ్య, జెల్ల సూర్యకాంత్, జెల్ల జగన్నాథం, యోగానందం, గార్ల అశోక్ పాల్గొని కర్నాటి విద్యాసాగర్‌కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య నాయకుల సమావేశం

### - సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రాసమల్ల బాలకృష్ణ.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 11 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంకాల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబాయ్ నర్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ రజక,నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు కింద 200 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 36వేల కటింగ్ షాపులకు ఉచిత విద్యుత్తు సబ్సిడీ వస్తుందన్నారు.బిల్లులు ప్రభుత్వం చెల్లిస్త లేదని కరెంట్ డిపార్ట్మెంట్ వారు బిల్లులు కట్టమని ఒత్తిడి చేస్తున్నారని, గత సంవత్సరం నుండి 50 కోట్ల బకాయిలు ఉన్నది కాబట్టి దానిని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలిపారు.50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని,వృత్తి చేసుకుంటూ అకస్మికంగా మరణించిన వారికి 5 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించాలి.వృత్తుల్లోకి ఇతర కార్పొరేటర్ సంస్థలు ఇతర వర్గాల వారు రాకుంట ప్రభుత్వం అడ్డుకట్టవేయాలి.నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ను కార్పొరేషన్‌గా మార్చి 1000 కోట్లు విడుదల చేసి దానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి వృత్తి దారునికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి.ప్రతి మున్సిపల్ సెంటర్లో దుకాణ సముదాయం ఏర్పాటుచేసి చేతి వృత్తులకు దుకాణాలు ఇస్తామని చెప్పడం జరిగింది.దానివెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంకాల వెంకటేష్,మంకాల అశోక్,ఉపాధ్యక్షులు మంకాల శ్రీనివాస్, మంకాల శేఖర్,రాజు,సురేష్ శీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలి.

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ - చేకూరి గణేష్ మాదిగ
### ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు-ముదిగొండ వెంకటేశ్వర్లు



**చండూర్ డిసెంబర్ 11 (శాసనసభ న్యూస్) :** బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య కమిషన్ షెడ్యూల్ కులాలలో ఉన్న ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశా నికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కి ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగష్టు 1 వ తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అంశంపై న్యాయమైన డిమాండని చెప్పి ఈ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని తీర్పును ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే ముందుగా అమలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తో కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అలాగే ప్రభుత్వం విడుదల చేసే ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణను అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అందుగుల ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ , ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అరెస్ట్



**శాసనసభ / హైదరాబాద్:**అమీర్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వీరి వద్ద నుంచి 6.65 గ్రాముల ఎండీ ఎమ్ఏ డ్రగ్స్, 2.27 గ్రాముల గంజాయి, 8.57 గ్రాముల హ్యాష్ ఆయిల్ మరియుఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వివరాల ప్రకారం, కేరళకు చెందిన సంజయ్, శ్రీజిత్, ఆదర్శ్ అనే యువకులు ఎస్ఆర్ నగర్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నారు. వీరు ఆఫీస్ సమీపంలోని ఓ బాయ్స్ హాస్టల్‌లో నివసిస్తూ డ్రగ్స్ వ్యాపారంలో పాల్గొన్నారు.వీరి డ్రగ్స్ వ్యాపారం అనుసంధానంగా, హైదరాబాద్‌లోని న్యూబోయిన్‌పల్లికి చెందిన అజయ్ అనే వ్యక్తితో వీరి పరిచయం ఏర్పడింది. డ్రగ్స్ వినియోగానికి బానిసలుగా మారిన వీరు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాపారంలోకి అడుగు పెట్టారు. బెంగళూరు నుంచి డ్రగ్స్‌ను నగరానికి రహస్యంగా తీసుకొచ్చి విక్రయానికి సిద్ధమయ్యారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ప్రత్యేక దాడులు చేపట్టి, ఈ నలుగురిని డిసెంబర్ 11న అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్లు రాధ, బాలరాజు,బిక్షారెడ్డి ముఖ్య పాత్ర పోషించారు. అదేవిధంగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంపై దృష్టి సారించారు. ఆయన, డ్రగ్స్ వినియోగం మరియు విక్రయం నివారించేందుకు, ఉక్కుపాదంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు సినిమా తారలను సైతం కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి మరియు అల్లు అర్జున్ వంటి ప్రముఖులు డ్రగ్స్ వల్ల కలిగే వీడియోలు రూపొందించి విడుదల చేశారు. ఈ చర్యలు డ్రగ్స్ సమస్యను అరికట్టడంలో కీలకమవుతా యని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది



**శాసనసభ / హైదరాబాద్ :** వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. వారి డిమాండ్లను ఒకొక్కటిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విపక్షాల కుట్రల్లో ఇరుక్కోవద్దని, వారి ఉచ్చులో పడి భవిష్యత్తు పాడుచేయకూడదని హెచ్చరించారు. ధర్నా చౌక్‌ను మాయం చేసిన వారే ఇప్పుడు ఆశావర్కర్లకు మద్దతు తెలపడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. మంత్రికి సూచన, గత పదేళ్లలో ఈ సమస్యలు పరిష్కరించలేకపోవడం మీద ప్రశ్నించారు. ఆయన, అప్పుడే సమస్యలు పరిష్కరించబడితే, ఇప్పుడు రోడ్డు పైకి వెళ్లాల్సిన పరిస్థితి రాకపోవచ్చు అని చెప్పారు.ఇదిలా ఉంటే నిన్న.. ఆశా వర్కర్ లను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం ప్రతిపక్ష పార్టీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు జరుగుతుంటే తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని విమర్శించారు. గత పదేళ్ళ పాలనలో ఆశా వర్కర్ ల వేతనాల పెంపు పై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసిన పట్టించుకోనివాళ్లు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూన్నారు. ఇది వారి ద్వంద వైఖరి కీ నిదర్శనమన్నారు. 2015 లో 106 రోజులు వేతనాలు పెంచాలని ధర్నా చేసిన ఆశా వర్కర్ లను గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 2018, 2020, 2021, 2023 సంవత్సరాల లో ఆశా వర్కర్ లు సమ్మెలు, ధర్నా లు చేశారని మంత్రి దామోదర్ రాజనర్సింహ గుర్తు చేశారు. అప్పుడు ఆశా వర్కర్ ల సమస్యలను పరిష్కరించలేని వాళ్లు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

## ఒకటి రెండు కాదు.. ఏకంగా 1100 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**శాసనసభ / హైదరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో 3 కోట్ల 30 లక్షల విలువ చేసే 1100మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ క్రైమ్స్ డీసీపీ నర్సింహా మాట్లాడుతూ..2023 ఏప్రిల్ 20నుండి కేంద్ర ప్రభుత్వం సీఈఐఆర్ ప్రవేశపెట్టారని, ఎక్కువ ఫిర్యాదులు మొబైల్స్ చోరీ, పోగొట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాళ్లంతట వల్లే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేసుకొనే అవకాశం కల్పించామని ఆయన తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలని, 3 కోట్ల30లక్షల విలువ చేసే 1100 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలో ఫోన్ లు రికవరీ చేసామని, సీఈఐఆర్ లో ఫిర్యాదు చేసిన తర్వాత పోయిన మొబైల్ ట్రేస్ అవుతుందన్నారు. ఈ సంవత్సరంలో 4వ సారి ఈ మొబైల్స్ రికవరీ చేసామని, సైబరాబాద్ పరిధిలో లోని 45పోలీసు స్టేషన్ పరిధిలోని అందరు కష్టపడడం వల్ల ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు.అంతేకాకుండా..'సైబరాబాద్ లో 7500మొబైల్స్ రికవరీ చేసాము. 5500ఫోన్లు ఈ సంవత్సరం రికవరీ చేసాము. ఫోన్ల రికవరీ లో సైబరాబాద్ 2వ స్థానం లో వుంది. తప్పు చేసేవాళ్ళు భయపడాలి. విలువైన వస్తువులు తీసుకెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలి. ప్రతి ఒక్కరు సీసీటీవీ లు అమర్చుకోవాలి. సమాజంలో అసంఘిక శక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలి. దొంగతనాలకు పాల్పడేవారిపై నిత్యం నిఘా పెడతాం. ప్రతి కాలనీ లో సీసీటీవీ ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టగలం. ఒక సీసీటీవీ వంద మంది తో సమానం. నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామి అవాలి. సైబర్ క్రైమ్ లో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ ఎక్కువ జరుగుతుంది.అటువంటి సైబర్ బారిన పడొద్దు. మనం స్తోమత మనకు తెలిసేలా ఉండాలి. అత్యాశ సైబర్ క్రైమ్ కు దారి తీస్తుంది. బ్యాంకు అధికారులు అని,ఇతర తెలియని నెంబర్ ల నుండి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. కొరియర్ లో ఎదో మాదక ద్రవ్యలు ఉన్నట్లు వీడియో కాల్ చేసి బయపెడతారు. అటువంటి వాటి పట్ల జాగ్రత్త వహించాలి.ఎటువంటి భయం లేకుండ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సిబిఐ కేసు అయిందని డిజిటల్ అరెస్ట్ చేస్తామని భయపెడతారు. ఆన్లైన్ ఫ్రాడ్ పట్ల జాగ్రత్త వహించాలి.' అని డీసీపీ నర్సింహ తెలిపారు.

## చెరువు స్థలంలో రోడ్డు వేస్తే తొలగించాలి.. హైడ్రా కమిషనర్ ఆదేశం




**శాసనసభ / హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా కుంట్లూర్ పెద్ద చెరువు కబ్జాపై హైడ్రా సర్వే చేస్తున్న స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కుంట్లూర్ పెద్ద చెరువు కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారని ఆరోపణతో నిన్నటి నుండి హైడ్రా అధికారులు సర్వే చేస్తున్నారు.మున్సిపల్ నిధులతో రోడ్డు నిర్మాణానికి తీర్మానం చేయడంపై పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిపై ఏవీ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కమిషనర్‌పై యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చెరువు భూమిలో ఎలా రోడ్డుకు నిధులు కేటాయిస్తారని రంగనాథ్ ప్రశ్నించారు. సర్వే త్వరగా పూర్తి చేసి చెరువు, పట్టా భూమి బార్డర్ లో రోడ్డు ఫిక్స్ చేయాలని హైడ్రా సిబ్బందికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. చెరువు స్థలంలో రోడ్డు వేస్తే తొలగించాలని హైడ్రా సిబ్బందికి ఆదేశించారు ఏవీ రంగనాథ్.

శాసనసభ
గురువారం 12 డిసెంబర్ - 2024

## మీకు చేతకాకపోతే గద్దె దిగండి కానీ..

### పేద పిల్లలను విషాహారంతో చంపకండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## హైదరాబాద్‌లోని పెట్రోల్ బంక్ వద్ద అగ్ని ప్రమాదం




**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఓ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. నాంపల్లిలోని ఏక్‌మినార్ కూడలి వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంకులో ఆయిల్ నింపడానికి హిందూస్థాన్ పెట్రోలియం ట్యాంకర్ వచ్చింది. ఈ సమయంలో ట్యాంకర్ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు, పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్ భయంతో అక్కడి నుంచి పరుగు తీశారు. అదే సమయంలో గోషామహల్ ట్రాఫిక్ ఏసిపి ధనలక్ష్మి అటు నుంచి వెళుతున్నారు. ఆమె చాకచక్యంగా మంటలు బంక్‌లో వ్యాపించకుండా ట్యాంకర్‌ను నిలువరించారు. అనంతరం వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. నాలుగు ఫైరింజన్లతో మంటలు ఆర్పారు. పెట్రోల్ బంకుకు మంటలు వ్యాపించి ఉంటే భారీ ప్రమాదం సంభవించి ఉండేదని హైదరాబాద్ అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## అధిక అప్పులతో భవిష్యత్తు తరాలపై భారం: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

రాబోయే దశాబ్ద కాలంలో అప్పుల నిర్వహణ, ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ఆర్థిక వ్యవస్థలు అధిక మొత్తం రుణాలను తీసుకోవడం ద్వారా కొనసాగలేవు, తరువాతి తరాలు దాన్ని నిర్వహించడం గురించి ఆందోళన చెందుతాయి. దేశాల అప్పులను నిలకడగా నిర్వహించడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు కలిసి పని చేయాలని ఆర్థిక మంత్రి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం చాలా దేశాల్లో కీలకమైన సవాలుగా మారిందని, దీన్ని పరిష్కరించడంలో ఏ దేశం కూడా పూర్తిగా విజయం సాధించలేకపోతోందని ఆమె అభిప్రాయపడ్డారు. చాలా దేశాలు ఆర్థిక నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆస్తుల నిర్మాణానికి మాత్రమే రుణం తీసుకోవాలని చెప్పారు. ఇదే సమయంలో అంతర్జాతీయంగా వివిధ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధాలపై నిర్మలా సీతారామన్ ఆద్నోళన వ్యక్తం చేశారు. ప్రపంచ అస్థిరతను తొలగించేందుకు ప్రపంచ స్థిరత్వాన్ని, సాధారణ స్థితిని పునరుద్ధరించాలని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల మూలంగా సరఫరా, ఆహార వ్యవస్థలపై ప్రభావం గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. దీనికోసం పరిశ్రమలు, ప్రభుత్వం, విధానాల రూపకర్తలు, ప్రజలు, ప్రజా సంఘాలు అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేయాల్సిన బాధ్యత ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వరంగల్ నగర అభివృద్ధిపై మంత్రి పొంగులేటి బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్‌లను త్వరితగతిన తయారుచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డుతో జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి పొంగులేటి సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన, భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

## హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు

- పోలీసుల నోటీసులపై లంచ్ మోషన్ పిటిషన్
- సెక్యూరిటీ కోరినా కనీస భద్రత కల్పించలేదని పోలీసులపై ఆరోపణలు
- తన నివాసం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటుకు విజ్ఞప్తి

**శాసనసభ / హైదరాబాద్ :** ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో పోలీసులు మోహన్ బాబుకు నోటీసులు పంపించారు. బుధవారం ఉదయం విచారణకు రమ్మని పిలిచారు. దీంతో పోలీసులు జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని కోరినా పోలీసులు స్పందించలేదని ఆరోపించారు. తనకు భద్రత ఏర్పాటు చేయాలని, తన నివాసం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మోహన్ బాబు తరఫున లాయర్లు నగేశ్ రెడ్డి, మురళి మనోహర్ హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. జల్ పల్లిలోని మంచు ఫ్యామిలీ ఫాంహౌస్ వద్ద మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై మండిపడ్డ



జర్నలిస్టు సంఘాలు.. మోహన్ బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేశాయి. పహాడీ షరీఫ్ పోలీసులు బీఎన్ఎస్ 118 సెక్షన్ కింద కేసు నమోదు చేసుకున్నారు. దీనికి సంబంధించి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు నటుడు మోహన్ బాబుకు మంగళవారం నోటీసులు జారీ చేశారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు రాచకొండ కమిషనరేట్ లో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. దీనిపై తాజాగా మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు.

## బ్యాంకులు వారికి ప్రైవేట్ ఫైనాన్షియర్లా?: కేంద్రంపై రాహుల్ ధ్వజం

**శాసనసభ / ఢిల్లీ :** అదానీ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్న డిమాండ్‌తో గత కొద్ది రోజులుగా విపక్షాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ..కేంద్రంపై మరోసారి విమర్శలు గుప్పించారు. తమ స్నేహితుల కోసం మోదీ సర్కారు ప్రభుత్వ రంగ బ్యాంకులను అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా ఆపాలని అన్నారు. ఆల్‌ఇండియా బ్యాంకింగ్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్‌కు చెందిన ప్రతినిధులతో రాహుల్ బుధవారం సమావేశమయ్యారు. దీనికి సంబంధించి 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు. "ప్రజాప్రయోజనాల కంటే లాభాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒత్తిడికి గురిచేస్తున్నారు. దీంతో వారు సమర్థంగా ప్రజలకు సేవ చేయలేకపోతున్నారు. సిబ్బంది కొరత, క్లిష్టమైన పని వాతావరణం మధ్య నలుగుతున్నవారిని అసాధ్యమైన లక్ష్యాలు చేరుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు సమాన అవకాశాలు, ఉద్యోగంలో పురోగతి కల్పించట్లేదు" అని రాహుల్ కేంద్రంపై మండిపడ్డారు. రాహుల్ వినూత్న నిరసన.. రక్షణమంత్రికి గులాబీలు ఇచ్చి.." ప్రతి భారతీయుడి కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు సేవలు అందించాలి. ఎంతోమందికి జీవనాడి లాంటి ఈ బ్యాంకులను మోదీ సర్కారు మాత్రం కొన్ని ధనిక, శక్తిమంతమైన సంస్థలకు



ప్రైవేట్ ఫైనాన్షియర్లుగా మార్చేసింది. వారి మోసపూరిత స్నేహితులకు అపరిమిత నిధులు ఇచ్చే వనరులుగా ప్రభుత్వ రంగ బ్యాంకులను చూడటాన్ని మోదీ ప్రభుత్వం ఇకనైనా మానుకోవాలి" అని రాహుల్ దుయ్యబట్టారు. **నాపై ఆ వ్యాఖ్యలను తొలగించండి..** మరోవైపు, రాహుల్ నేడు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. సభల్లో తనపై భాజపా నేతలు చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ ఎంపీ మీడియాకు చెప్పారు. "సభా కార్యకలాపాలు కొనసాగాలనే మేం కోరుకుంటున్నాం. సభల్లో చర్చ జరగాలి. కానీ, భాజపా నేతలు మాత్రం ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నాకు వ్యతిరేకంగా వారు ఏమైనా చేసుకోనివ్వండి. డిసెంబరు 13న పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరగాలి" అని రాహుల్ కోరారు.

## బీజేపీ ఆపరేషన్ అమరావతి వయా తెలంగాణ..!!

**తెలుగు రాష్ట్రాల పై గురి**

దీంతో,తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణలో కొత్తగా బీజేపీ అధ్యక్షుడిగానూ బీసీ నేతకే అవకాశం ఇవ్వనున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ నుంచి పలువురు బీసీ నేతలు ఎంపీలుగా ఉన్నారు. ఓబీసీ విభాగం అధ్యక్ష బాధ్యతలు తెలంగాణ నేతకే అప్పగిం చారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలం చాటాలనే లక్ష్యంతో బీజేపీ అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో టీడీపీ - జనసేన మద్దతు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో.. హైదరాబాద్ లోనూ ఆ రెండు పార్టీల మద్దతు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది.

**పొత్తులు - బలోపేతం**

ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఏపీ విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా ఆ రెండు పార్టీలకు మద్దతుగా నిలుస్తున్న రెండు ప్రధాన సామాజిక వర్గాల మద్దతు పరోక్షంగా ఉండటంతో.. ఇప్పుడు బీసీ వర్గాల పైన గురి పెట్టింది. అందులో భాగంగా ఏపీకి సైతం బీసీ వర్గానికి చెందిన నేతనే ఏపీ బీజేపీ పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. భవిష్యత్ రాజకీయాల్లో పొత్తులో ఉంటూనే..ఎదగటం పైన బీజేపీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆసక్తికర నిర్ణయాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

## చౌక బియ్యం రీసైక్లింగ్ తక్షణమే ఆపాలి: సీఎం చంద్రబాబు ఆదేశం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు. ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు. "పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్ నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం. పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని ఎదుర్కొన్నాం. దేశంలో ఎవరైనా అతిక్రమించి వ్యవహరిస్తే వారిని ప్రజాస్వామ్యమే సరిదిద్దుతుంది. అది భారత రాజ్యాంగం గొప్పదనం. భారత రాజ్యాంగం అందరికీ సమానమే. కోటీశ్వరులకు ఎక్కువ ఓట్లు, సామాన్యులకు ఒక ఓటు... ఉండదు. దేశంలో అందరికీ ఒకటే ఓటు ఉంటుంది. ఆ ఓటే ఈ రోజు దేశాన్ని కాపాడుతోంది. కొన్ని దేశాల్లో పరిస్థితులు చూశాం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యంలో దిద్దుబాట్లు జరగవో, నియంతలు పుట్టుకొస్తారు. ఆ నియంతలను సాగనంపడానికి విప్లవాలు కూడా వస్తుంటాయి. ఇటీవలే సిరియాలో చూశాం... అంతకుముందు బంగ్లాదేశ్ లో చూశాం. ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నప్పుడు అలాంటి పరిస్థితులు వస్తాయి. కానీ భారతదేశంలో మాత్రం తరచుగా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి... ప్రజాస్వామ్యమే శ్రీరామ రక్షగా నిలుస్తోంది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి ఎలా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమిస్తున్నామో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇటీవలే ఐటీ మినిస్టర్ (లోకేశ్) అమెరికా వెళ్లారు. గూగుల్ కంపెనీ విశాఖ రావడానికి కృషి చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తే ఫలితం వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. పాజిటివ్ గా పాటుపడితే ఫలితాలు కూడా పాజిటివ్ గానే ఉంటాయి. నేను ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడాను. ఇప్పుడు డీప్ టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను. గూగుల్ తో ఒప్పందం చేసుకున్నది దాని గురించే. విశాఖలో భారీ టెక్ సెంటర్ ఏర్పాటు కానుంది. అందుకోసం రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాల్సినఅయితే నాలెడ్జ్ ఎకానమీకి, నాలెడ్జ్ సొసైటీకి తేడా ఉంది. మున్ముందు ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేసే పరిస్థితి రావాలనుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు అభిలషించారు.

( మొదటి పేజీ తరువాయి )

## 'జయ జయహే తెలంగాణ' ఇక పాఠ్యపుస్తకాల్లో!

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి చెప్పారు. ప్రస్తుతం పుస్తకాల్లో జనగణమన, వందేమాతరం, ప్రతిజ్ఞ లతోపాటు జయజయహే తెలంగాణ గేయాన్ని కూడా ముద్రించనున్నారు. తెలుగు, సాంఘిక శాస్త్రం లాంటి కొన్ని సబ్జెక్టుల పుస్తకాల్లో తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ముద్రించనున్నారు. దీనిపైనా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, ఈసారి మాత్రం పాత సిలబస్‌నే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగేళ్ల క్రితం ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, స్కూల్ విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తెలుగు-ఇంగ్లీష్, హిందీ-ఇంగ్లీష్, ఉర్దూ-ఇంగ్లీష్ ఇలా రెండేసి భాషల్లో పుస్తకాలను ముద్రిస్తున్నారు. పిల్లలకు పుస్తకాల బరువు పెరుగుతోందని భావించి.. భాషేతర పుస్తకాలను భాగాలుగా చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. అయితే, పాత సిలబస్‌తోనే వచ్చే విద్య సంవత్సరం కూడా పుస్తకాలను ద్విభాషల్లోనే ముద్రించనున్నారు. 2026-27 విద్య సంవత్సరం మాత్రం సిలబస్ మారుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈసారి పుస్తకాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సరఫరా చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యావేత్తల నుంచి సూచనలు, సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు. పిల్లలకు పుస్తకాలు ఎక్కువ బరువు కాకూడదనే తాజా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

## శీతాకాల విడిది కోసం ఈ నెల 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన పర్యటన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రపతి ముర్ము 17వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంటారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌లో జరిగే మొదటి కాన్వొకేషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు వస్తారు. ఈ నెల 20న సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌ను సందర్శిస్తారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహిస్తారు. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 21వ తేదీన ఉదయం 11 గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి చేరుకుని శతాబ్ది వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా? రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ

ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని...అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

## 'తెలంగాణ' హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించారు

తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ 2004లో తమతో పొత్తు పెట్టుకుందని, కానీ హామీని నెరవేర్చకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించాల్సి వచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2009లోపు తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసేవారు కాదన్నారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తామన్న హామీని నెరవేర్చకపోవడంతో కేసీఆర్ నిరాహార దీక్షకు దిగారన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేయకుంటే కనుక డిసెంబర్ 9వ తేదీ నాటి ప్రకటనే ఉండేది కాదన్నారు. సోనియాగాంధీ దయతలిచి తెలంగాణ ఇచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి భిక్ష వల్లనో తెలంగాణ రాలేదని... కేసీఆర్, తెలంగాణ ప్రజల పోరాటం వల్ల వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పుడు ఏనాడైనా ఉద్యమంలో పాల్గొన్నాడా? అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలని నాడు జేఏసీ చైర్మన్ పిలుపునిస్తే రేవంత్ రెడ్డి చేయలేదని విమర్శించారు. ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ చరిత్రను మార్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం ప్రతి సోమవారం ప్రజలకు ఆ అవకాశం

కఠిన నిర్ణయాలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం (నవంబర్ 03) పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో మాట్లాడిన ఆయన, జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని తెలిపారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు స్పెషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని, దాని ద్వారానే ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువులో కలుస్తున్నాయని వివరించారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ క్లారిటీ

సొంత బలంతోనే ఎన్నికల్లో పోరాడతామని, హస్తం పార్టీతో ఎలాంటి పొత్తుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో పోటీకి సంబంధించి కాంగ్రెస్-ఆప్ మధ్య సీట్ల పంపకంపై చర్చలు చివరి దశలో ఉన్నాయంటూ మీడియా కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కాంగ్రెస్‌తో పొత్తును ఆప్ తోసిపుచ్చడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెల ప్రారంభంలో కూడా కేజ్రీవాల్ క్లారిటీ ఇచ్చారు. వరుసగా మూడోసారి ఎలాంటి పొత్తులు పెట్టుకోకుండానే బరిలోకి దిగాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. కాగా ఆప్ 2015 నుంచి ఢిల్లీలో అధికారంలో ఉంది. వచ్చే ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918